ATHAGAARINTIKI Lyrics

Song by Bullet Bandi Laxman | Telugu

నువ్వు నాకు కానరావే అని
ఎవరి కంట్ల పడకుండానే వెళ్ళివోతున్నానే
నువ్వు నాతోమాట్లాడలేవే అని
ఎవరితోమాట్లాడకుండానే వెళ్ళివోతున్నానే
నువ్వు ఈ లోకంలోలేనే లేవే అని
నేను ఈ లోకాన్ని వదిలేసి వోతున్నానే

నువ్వు పువ్వులు అల్లుకొని వోతున్నావే అత్తగారి ఇంటికి
నే పువ్వులు జల్లుకొని వోతున్నానే కులే కూటికి
నువ్వు పువ్వులు అల్లుకొని వోతున్నావే అత్తగారి ఇంటికి
నే పువ్వులు జల్లుకొని వోతున్నానే కులే కూటికి

పసుపు నీనానాలు నాకు వోయిస్తున్నారే
నీ పెదమల చిరునవ్వై నే పూసే వోతానే
జిల్లేడు చెట్టుతోపెళ్లి చేసేస్తున్నారే
నీ తలపై తలవాలు నే పూసే వోతానే
వెళ్ళివోతున్న ఇల్లు ఏడుపులంతా ఇరసి
మళ్ళ వస్తానోరానోఈ తోవలనే నే నడిసి
భద్రంగుండే నువ్వు
మళ్ళ వస్తానోరానో
నువ్వు నన్ను చూసి ఒకసారి

నువ్వు పువ్వులు అల్లుకొని వోతున్నావే అత్తగారి ఇంటికి
నే పువ్వులు జల్లుకొని వోతున్నానే కులే కూటికి
నువ్వు పువ్వులు అల్లుకొని వోతున్నావే అత్తగారి ఇంటికి
నే పువ్వులు జల్లుకొని వోతున్నానే కులే కూటికి

పిడికిళ్ళతోమన్నే నాపై వోస్తున్నారే
తలవాలు వడిబియ్యాలు నువ్వొసుకోవే
ఈ మన్ను పరుపుల నేనే పడుకుంటున్నానే
ఆ పువ్వుల పరుపుల నువ్వు హాయిగా సిదురోవే

పైనా పైనా అన్నాడు కదనే సిన్ను కన్న నాన్న
ఆఖరికి కురిసేది ఆటానా సిక్కుల ఆన
పరుమ పరుమ అంటూ తీన్‌తీరిగదనే పరుగు
వ్రణం వోయినంక మోగేదే డవ్వుల దరుమ

ఉండదే సీకే హాని
విల్ల వాపలతోని
హాయిగా బతికేను వందేళ్ళు

నువ్వు పువ్వులు అల్లుకొని వోతున్నావే అత్తగారి ఇంటికి

నే పువ్వులు జల్లుకొని వొతున్నానే కాలే కూటికి
నువ్వు పువ్వులు అల్లుకొని వొతున్నావే అత్తగారి ఇంటికి
నే పువ్వులు జల్లుకొని వొతున్నానే కాలే కూటికి